నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

గురువారం 9 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 9, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 16

## ఐటీ కారిడార్‌లో ఆధునిక ఆటవిడుపు

గండిపేట లేక్ వ్యూ పార్కు

రూ.36 కోట్లతో అద్భుతమైన ల్యాండ్ స్కేపింగ్

సందర్శకులతో పార్కులో సందడి

అభివృద్ధి బాధ్యత తీసుకున్న హెచ్ఎండీఏ

గండిపేట చుట్టూ 46 కి.మీ మేర వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌లు

70 ఎకరాల స్థలంలో మరో థీమ్ పార్కుకు ప్రతిపాదనలు



2



ఉప్పల్ మల్లాపూర్‌లోని వీఎన్ఆర్ గార్డెన్‌లో బుధవారం జరిగిన మహిళల ఆత్మీయ సమ్మేళనంలో జై బీఆర్ఎస్ నినాదాలు చేస్తున్న మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఉప్పల్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

## అభ్యర్థుల ఖర్చు.. లెక్కపక్కాగుండాలి

రూ.40 లక్షల పరిమితి దాటొద్దు

నామినేషన్ దాఖలైనప్పటి నుంచి లెక్కలోకి..

ఫలితాలు వెలువడిన 30 రోజుల్లో లెక్క చెప్పాలి

లేదంటే కొత్త చిక్కులు తప్పవు.. వేటు పడే అవకాశం

వచ్చే ఎన్నికల్లోనూ పోటీకి అనర్హత

ప్రచారంలో నీడలా వెంటాడుతోన్న వ్యయ పరిశీలన బృందాలు

7

# కాంగ్రెస్‌ను నమ్మితే ఎండమావే

10,11 లో

మల్కాజిగిరి, ఉప్పల్‌లో బీఆర్ఎస్‌ను గెలిపించండి

మైనంపల్లికి ఓటుతో బుద్ధి చెప్పండి

మర్రి రాజశేఖర్ రెడ్డికి భారీ మెజార్టీ ఇవ్వండి

ఉప్పల్‌లో అక్కా చెల్లెళ్లు ఆలోచించాలి..

బండారి లక్ష్మారెడ్డికి లక్ష మెజార్టీ ఇవ్వాలి

ఆత్మీయ సమావేశాల్లో మంత్రి హరీశ్‌రావు

**'మల్కాజిగిరికి నెలకోసారి వస్తా..** మీ సమస్యలన్నింటినీ శాశ్వతంగా పరిష్కరిస్తా' అని మంత్రి హరీశ్‌రావు హామీ ఇచ్చారు. మైనంపల్లి డబ్బు మైనాన్ని ఓట్లతో కరిగించాలని, మర్రి రాజశేఖర్‌రెడ్డికి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. కాంగ్రెస్‌ను నమ్మితే ఎండమావులను నమ్మినట్లేనని, కర్ణాటకలో లాగ ఆగమైపోతామని అన్నారు. అక్కా చెల్లెళ్లు ఆలోచించి.. ఉప్పల్‌లో బండారి లక్ష్మారెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలన్నారు. బుధవారం నేరేడ్‌మెట్ సరస్వతీ ఫంక్షన్‌హాల్‌లో మల్కాజిగిరి బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశం, మల్లాపూర్‌లోని వీఎన్ఆర్ గార్డెన్‌లో ఉప్పల్ మహిళల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ రెండు సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి హరీశ్‌రావు రెండు నియోజకవర్గాలో గులాబీ జెండాను రెపరెపలాడించాలన్నారు. **- సిటీబ్యూరో/నేరేడ్‌మెట్/ఉప్పల్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ)**



రిటర్నింగ్ అధికారి వెంకటేశ్ దోత్రేకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న ఖైరతాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ ప్రభాకర్

## ఒక్కరోజే 76 మంది..

86 సెట్ల నామినేషన్లు

గ్రేటర్‌లో నామినేషన్ వేసిన మంత్రి మల్లారెడ్డి, విప్ గాంధీ, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కాలేరు వెంకటేశ్, బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత

రేపటితో ముగియనున్న నామినేషన్ల గడువు

16


